


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 02 నవంబర్ 2025 పేజీలు : 04


# ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



వృద్ధునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**తలుపుల,నవంబర్01, ప్రభాతవార్త:** ప్రతినెల 1వ తేదీ ప్రజాసేవలో కార్యక్రమంలో భాగంగా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో మేడ మల్లయ్య (80) లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు తన భార్య పెరాలసిస్ తో బాధపడుతున్నదని తమను ఆదుకోవాలని కోరాడు. అనంతరం మేడ రెడ్డమ్మ ఇంటికి వెళ్లి వితంతువు పపెన్షన్ అందజేశారు. తమకు ఇంటి స్థలం మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరింది. బంగారు కుటుంబం కింద ఎంపికైన మేడ మహేశ్వరుని కలిశారు. తదనంతరం ఇంకో కుటుంబమైన బంగారు కుటుంబం క్రింద ఎంపికైన వ్యవసాయ కూలీ చైతన్య ని కలిశారు. ఆమె తనకు ఇంటి స్థలం కేటాయించి తను ముగ్గురు పిల్లల చదువుతూ సహాయం చేయాలని కోరింది. బంగారు కుటుంబం కింద ఎంపికైన మహేశ్వరి ని పి4 భాగస్వామి కింద రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్టు సభ్యుడు మన్సూర్ దత్తకు తీసుకుంటున్నట్లు తెలపడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్సూర్ ను అభినందించారు.

# సమాజానికి మార్గదర్శనం చేసిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి



ఆమిద్యాల గ్రామంలో జరిగిన మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. చిత్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తదితరులు

**-మార్పు అనేది ప్రతిఒక్కరికీ సాధ్యమనడానికి ఆయన జీవితమే నిదర్శనం**
**-వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తనవంతు సహకరం అందిస్తా**
**-ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**
**-ఆమిద్యాలలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**
**-హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త** మహర్షి వాల్మీకి ఒక కులానికి పరిమితం కాదని ఆయన సమాజాన్నంతటికీ మార్గదర్శనం చేసిన మహోన్నత వ్యక్తని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో శనివారం రామాయణ రూపకర్త మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అట్టహాసంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలసి నూతన ఆలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మార్పు అనేది ప్రతిఒక్కరికీ సాధ్యమని నిరూపించారని భార్యాభర్తలు, అన్నదమ్ములు, గురు శిష్యులు, తల్లిదండ్రులు ఇలా ప్రతిఒక్క బంధానికి ఉన్న గౌరవాన్ని రామాయణ మహా కావ్యంలో వివరించారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తనవంత సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. నీళ్ల వస్తే ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందుతుందని అందుకే ఆమిద్యాల-రాకెట్ల లిఫ్టును తీసుకొచ్చామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి పరివర్తన, మార్పునకు సంకేతమని వాల్మీకి తరహాలో మనలో మార్పులు రావాలన్నారు. చెడు వ్యసనాలను విడనాడి ఉత్తమ పౌరులుగా మెలగాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం ద్వారా అన్నివిధాలుగా వెనుకబడిన వాల్మీకుల బ్రతుకులు

మిగతా 2లో...

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లాలో ఏ ఒక్క మాతా,శిశు మరణాలు జరగకూడదు. - వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలోజిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 1 ప్రభాతవార్త** ప్రజలకు వివిధ రకాల వైద్య సేవలు అందించే సమయంలో వైద్యాధికారులు ఇతర ఉద్యోగ సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఎక్కడ కూడా ఏ తల్లి బిడ్డకుజన్మినిస్తూచని పోకూడదని ఏశిశువుజన్మిస్తూ మరణించ కూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారిణి డా.ఈబి.దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ఇతర వైద్య విభాగాల అధికారులతో లతోకలసిజిల్లాలో త్రైమాసిక లోజరిగినమాతశిశుమరణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ కురుగుంట 2, యాడికి1 రాయదుర్గం 1, కొరపాడు 1 కొరపాడు యు పి హెచ్ సి నందు జరిగిన మాతృమరణాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా ఏ తల్లిబిడ్డకుజన్మినిస్తూ చనిపోకూడదని ఏ శిశువు జన్మిస్తూ మరణించ కుండ వైద్య అధికారు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో మాతృ మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్లు, ఏ యన్ యం లు, ఆశా కార్యకర్తలు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఎందువల్ల చనిపోయారని వంటి అంశాలపై కలెక్టర్ చర్చించారు. మాతృ మరణం జరిగినప్పుడు మరణానికి ముందుఏరకమైనఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరో మరణం జరగకుండా డాక్టర్లు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరువారాల నుండి ఆరు నెలలుపాటు తగిన జాగ్రతలు తీసుకోవాలన్న గర్భవతులు, బాలింతకు పూర్తి అవగాహన కల్పించే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖలో ఉన్న సూపర్వైజర్ ఇతర సిబ్బంది తగినచర్యలుతీసుకోవాలన్నారు. భవిష్యత్తు కాలంలో మాతృ మరణాలు జరిగిన చోట తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రభుత్వ సర్వజనఆసుపత్రిసూపరిటెన్డెంట్, డి సి హెచ్ ఎస్ బాధిత కుటుంబంలో కలిసి వారిని ఓదార్చి జరిగిన విషయంపై చర్చించి ఒక నివేదికను తయారుచేసి వారి ద్వారా సంతకం తీసుకొని తనకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలోని ఆరోగ్య కేంద్రాలలో ఆశ వర్కర్లు గర్భవతులకు ప్రతిరోజు ఐదు నుంచి పది నిమిషాల పాటు వారి ఆరోగ్య వివరాలను తెలుసుకొనిఆరోగ్యసూత్రాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. యాడికి మండలం వీరన్న పల్లి గ్రామానికి చెందిన హరిత అనే మహిళ మాతృ మరణానికి కారణమైన ఆర్ఎంపీ డాక్టర్ బాధ్యుడైనందున అతనిపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అలాగే ఆశ ఏఎన్ఎం పై కూడా శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి కూడా మెమో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. కురుగుంట గ్రామానికి చెందిన మృదుల అనే మహిళ మాతృ మరణానికి కారణమైన వైద్య ఆరోగ్యసిబ్బందికివైద్యాధికారులకు మెమోలు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరంజిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో గ ర్భసంచి శాస్త్ర చికిత్స ల పనితీరు , ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి దేవి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ శంషాద్ బేగం ,డాక్టర్నారాయణస్వామి, డాక్టర్ గంగాధర్ డాక్టర్ ఎల్లప్ప, తదితర వైద్య ఆరోగ్య అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ముట్టచెప్పాలంటూ అక్రమ వసూళ్లు



**- ఒక్కో డీలర్ నుండి రూ.12 వేలు వసూలు**
**- 38 షాపుల నుండి రూ.4.50 లక్షలు వసూళ్లు చేసినట్లు సమాచారం**

**గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త** పలు శాఖల అధికారులకు మామూళ్లు ముట్ట జెప్పాలంటూ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు ఎరువుల డీలర్ల నుండి అక్రమ వసూళ్లు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మండల పరిధిలో దాదాపు 38 దుకాణాలు ఉన్నాయి. ఒక్కో డీలర్ నుండి 12 వేలు చొప్పున దాదాపు 4.50 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. మండల వ్యవసాయాధికారిని, ఏడిఏ, విజిలెన్స్, సేల్స్ టాక్స్, ఇంకం టాక్స్ అధికారులకు ఇవ్వాలని వసూళ్లు చేసినట్లు వినికిడి. ప్రతి ఏటా ఇదే తంతు కొనసాగుతున్నట్లు పలువురు చెబుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటుపడ్డ కొంతమంది అధికారుల కారణంగా రైతులు ప్రతిఏటా ఏదోరకంగా నష్టపోతూనే వున్నారు. అలాగే కొంతమంది డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది అయితే మరీ బరితెగించి కోర్టు అనుమతులు (జి1,జి2,జి3) లేకున్నా బయో మందులు కూడా యధేచ్ఛగా విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా వ్యాపారాలు బాగా జరిగే వారు 12 వేలు ఇవ్వడం పెద్ద సమస్య కాకపోవచ్చు. కానీ వ్యాపారాలు సరిగ్గా జరగని వారు కూడా మామూళ్ల ఇవ్వాల్సి వస్తుండడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్నం పెట్టే రైతన్న పక్షాన నిలబడాల్సిన అధికారులే మామూళ్ల మత్తుకు అలవాటు పడి నిస్సిగ్గుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి మామూళ్ల గుట్టు రట్టు చేయాలని రైతులు కోరుతున్నారు.

# సరిహద్దుల తనిఖీలు చేపట్టిన సర్వే బృందం




మైనింగ్ లీజుల్లో సరిహద్దులను తనిఖీ చేస్తున్న సర్వే బృందం

**డి.హిరెహాళ్ నవంబరు 1 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం మలపనగుడి సర్వే నంబర్ వన్ అంతర గంగమ్మ ఇనుప గనుల్లో సర్వే బృందం సరిహద్దుల తనిఖీలు చేపట్టి హద్దురాళ్ళను పరిశీలిస్తున్నారు. శనివారం డి. హిరెహాళ్ మండల పరిధిలోని ఓఎంసీ కి చెందిన ఏ జీకే మైనింగ్ లీజులో సర్వేటీమ్ ఐదు బృందాలుగా ఏర్పడి వేగవంతంగా మైనింగ్ లీజుల చెదిరిన హద్దురాళ్ళను సక్రమంగా సమకూరుస్తున్నారు. ఏజీకే మైనింగ్ సరిహద్దులో కర్ణాటక కు చెందిన టిఎన్ఆర్, బిఎంటి, హెచ్ఎం ప్రాంతాల మధ్య హద్దురాలను తనిఖీ చేస్తూ ఓఎంసీ కి చెందిన లీజు మైనింగ్ లో హద్దురాళ్ళను సరి చేస్తున్నారు. గత మూడు రోజులుగా మండల ఓబులాపురం సర్వే నంబర్ వన్ లోని ఓఎంసి 1, ఓఎంసి 2, ఏఎంసి, వైఎం, హెచ్. సిద్దాపురం సర్వే వన్ లోని బిఐఓపి మైనింగ్ లీజుల్లో చదివిన సరిహద్దుల రాళ్ళను పరిశీలించి సక్రమంగా ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ శాఖ, గనులుభూగర్భ శాఖ, అటవీ శాఖ ల ఆధ్వర్యంలోని సర్వే టీంలు ఐదు బృందాలుగా సరిహద్దు రాళ్ళను పరిశీలించి వేగంగా హద్దురాలను ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో సోమ, మంగళవారం ఆరు బైండింగ్ లీజ్ ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతిక పరమైన డ్రోన్, జిపిఎస్ లాంటి పరికరాలతో సరిహద్దులను ఖచ్చితమైన ప్రాంతాల్లో గుర్తించి హద్దురాళ్ళను నిర్ధారించనున్నారు. మైనింగ్ లీజుల్లో సరిహద్దురాలు నిర్ధారణ సర్వే కార్యక్రమంలో మండల సర్వేయర్ రవితేజ్, డిఆర్ఓ దామోదర్ రెడ్డి, గనులు భూగర్భ శాఖల సర్వేయర్లు, సంబంధిత విఆర్వోలు, వీఆర్ఏ పణి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల కోసం రూ.50,764 కోట్లు ఖర్చు పెట్టాం

- మెంథా తుఫాను బాధితులను ఆదుకుంటాం
- వైసిపి ఒక ఫేక్ పార్టీ, వారి జీవితమే ఫేక్
- కాశిబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట బాధాకరం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్01, ప్రభాతవార్త ప్రతినిధి** పేదలకు పెన్షన్ అందించేందుకై తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 50,764 కోట్లూ ఖర్చు పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే ఒక రికార్డు అని, అతిపెద్ద డీబీటీ కార్యక్రమం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పెద్ద పీట వేయటంతో పాటు సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమిని గెలిపించి అధికారం అప్పగించారనీ, అందుకే నిత్యం ప్రజల గురించే మా ప్రభుత్వం ఆలోచిస్తుం దన్నారు. ప్రతీ నెలా మీ అందరినీ కలిసేందుకు మీ దగ్గరకే వస్తున్నానని, గత పాల కుల్లా బటన్ నొక్కొచ్చు, పరదాలు కట్టుకుని రావచ్చు, ఇంట్లోనే కూర్చొవచ్చు కానీ, ప్రజల మనిషిని కాబట్టే మీ ఇంటికి వచ్చి మీ దగ్గరకే వచ్చి పెన్షన్ ఇస్తున్నామన్నారు. గతంలో హెలికాప్టర్ లో వచ్చినా కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదన్నారు. ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టారనీ, దానికంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ ఇస్తున్నామన్నారు. మొంథా తుపాను వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందనీ, టెక్నాలజీ సాయంతో ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుపాను వల్ల నష్టపోయిన ప్రతీ ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని, తుపాను వల్ల రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం రాష్ట్రంలో జరిగిందన్నారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు.తనతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చామని, తుపాను వల్ల రూ.5244 కోట్ల మేర నష్టం జరిగిందని సహకారం అందించాలని కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా సమర్థంగా పనిచేసి సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోందనీ, గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చిందన్నారు. ప్రజల ధనం పైసా కూడా వృథా కాకుండా, పేదలకు సంక్షేమం అందించేలా సుపరిపాలన అందిస్తున్నా మన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం వాయిదా వేయబోమన్నారు. గత రెండు రోజులుగా పెద్దఎత్తున తుఫాన్ వచ్చినా ప్రాణాలు కాపాడాలని ప్రయత్నం చేసామని , అయినా ఇద్దరు చనిపోయారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఒక ఫేక్ పార్టీ అని, వారికి ఏమీ దొరకటం లేదనీ, వారి జీవితమే ఫేక్ అన్నారు. వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారనీ, సీఎంగా నన్నూ మోసం చేశారన్నారు. సాక్షిలో గుండెపోటు అని వస్తే నేనూ నమ్మేశాననీ, నేనెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయనన్నారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్ను

మిగతా 2లో...

# సంక్షేమాలు మీ గుమ్మం వద్దకే....ఇంటింటా "అనగాని"తో "సవిత"..!!



లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును అందజేస్తున్న మంత్రులు

**- అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో హౌసింగ్**
**- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**
**- గోరంట్లలోని రాజీవ్‌కాలనీలో...పెన్షన్ పంపిణీలో పాల్గొన్న మంత్రి సవితమ్మ, ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్**
**- పాల్గొన్న హస్తకళల కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్**

**గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో హౌసింగ్ అందజేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమాల్లో హస్తకళల కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచు నరేష్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, రవిమోహన్, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ తిరుపాలు, పచ్చా అశోక్, సుబ్బారెడ్డి, చింత భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవంగం శ్రీనివాసులు, రవీంద్రనాయక్, ఎస్‌సి ఎస్‌టి మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, ఎంపిడిఓ కమలాబాయి, తహశీల్దార్ మారుతి తదితరులు ఈ కార్యక్రమంలో పాలు పంచు కున్నారు. గోరంట్ల పట్టణంలోని రాజీవ్‌కాలనీలో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మతో పాటు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రులు రాజీవ్ కాలనీలోకి ప్రవేశించగానే స్థానిక నాయకులు, ప్రజలు వారికి పూల వర్షం కురిపిస్తూ పూలమాలలు

మిగతా 4లో...

# కదిరి గడ్డకు పులివెందుల అడ్డాకు సాగునీరు తాగునీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే




ప్రజా వేదిక సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట, ఎంపి బికె పార్థసారథి

**- రైతుల కళ్ళల్లో ఆనందం నింపే మధుర క్షణమే హంద్రీనీవా సుజల స్రవంతి పథకం**
**- ప్రజా వేదిక సభలో ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసేలా చేయడానికి కంకణం కట్టుకుని కదిరి నియోజకవర్గానికి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కృష్ణా జలలను పారించి మాట నిలబెట్టుకున్న మహనీయుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కిందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో శనివారం నియోజకవర్గంలోని తలుపుల మండలం పెద్దన్నవారిపల్లెలో ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తన మనోభావాలను ప్రజావేదికలో కందికుంట సభా ముఖంగా తన ప్రసంగాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో హంద్రీనీవా కాలువలు ఎక్కడ చూసినా ఎండిపోయి గ్రహణం పట్టాయన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన చంద్రబాబు తన 16 నెలల పాలనలో ఇప్పటికీ రెండు పర్యాయాలుగా హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను కదిరి పులివెందుల , నియోజకవర్గంలోని చెరువులకు సరఫరా చేసి.. ఈ ప్రాంత వాసుల సుదీర్ఘ కలను నెరవేర్చాడు రన్నారు. కరువు సీమలో గుక్కెడు నీళ్ల లేక ఇటు సాగుకు అటు తాగునీరుకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ కరువు నిలయానికి అపర భగీరథుడు అహర్నిశలు శ్రమించి ఇటు తాగునీరు అటు సాగునీరుకు పుష్కలంగా నీరు అందించి ఈ ప్రాంత వాసుల గుండెల్లో చిరస్థాయిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నిలిచిపోయాడన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉన్న కదిరి నియోజకవర్గానికి రక్తపు మరకలు అంటించి సొంత బాబాయిని హత్య చేసి ఈ ప్రాంతానికి మాయని మచ్చ తెచ్చిన జగన్ కు ఈ ప్రాంతవాసులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ముఖ్యంగా పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అక్కడ కూడా చెరువులకు అందరినీళ్లను సరఫరా చేసిన ఘనత చంద్రబాబుకి దక్కిందన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిన దశలో హంద్రీనీవాకాలువలకు జలకలను తెచ్చి రైతులకు రెండు కారు పంటలకు నీరు పుష్కలంగా అందించి ఈ ప్రాంత రైతులకు ఆర్థికంగా, సామాజికంగా ఉపాధి కల్పించి తమను ఆదుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు ఒక్కరే అని ఈ సందర్భంగా కందికుంట స్పష్టం చేశారు. అంతేకాక ప్రస్తుతం పెద్దన్నవారిపల్లెకి కూతవేటు దూరంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి సొంత ఊరు అయిన పులివెందుల నియోజకవర్గానికి ఈ ప్రాంతానికి తన హయాంలో ఏమి వరగపెట్టాడో ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కదిరి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి ఏమి చేయాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్పష్టత ఉందని కావున తాను చెప్పేది ఏమీ లేదని ఆయనే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే ఆలోచన తనకుందని ఈ సందర్భంగా కందికుంట వెల్లడి చేశారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి మాట్లాడుతూ..తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రావడం చాలా సంతోషకరం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో హామీలను అమలు చేశాం.. చెప్పని హామీలను కూడా అమలు చేశారన్నారు.

2014 తరువాత గొల్లపల్లి, చెర్లోపల్లిని రిజర్వాయర్లు పూర్తి చేసి కృష్ణా జలాలు కరువు ప్రాంతానికి తీసుకొచ్చిన ఘనత.. చంద్రబాబుది

మిగతా 2లో...

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్




ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

- పెద్దన్న గారి పల్లిలో ముఖ్యమంత్రికి స్వాగతం

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కలిశారు. తలుపుల మండలం పెద్దన్నగారిపల్లి గ్రామంలో చంద్రబాబుకు వారు జిల్లా నాయకులతో కలిసి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. అనంతరం పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం, ఈ ప్రాంతంలో ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు నీరు ఇస్తామని హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాపై మొదటి నుంచి ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల తరపున సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సమస్యలపై పోరాడుదాం

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

## కళ్యాణదుర్గంలో సిఐటియు ఆధ్వర్యంలో మహాసభ

**కళ్యాణదుర్గం, టౌన్ నవంబర్ 1, ప్రభాతవార్త**




కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

అనంతపురం జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా పోరాడుదామని సి ఐ టీ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు , రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు పిలుపునిచ్చారు. శనివారం కళ్యాణదుర్గం మండల కేంద్రంలో మండల రైతుసంఘం మహాసభ నిర్వహించారు . ఈ సందర్భంగా మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా కళ్యాణదుర్గం రెవెన్యూ పరిధిలో ని కంబదూరు ,కణేకలు ,బెళుగుప్ప మండలలో వున్న వివిధ గ్రామాలలో రైతుల భూములను సోలార్ పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతప్ప ,ప్రధాన కార్యదర్శి గా రమేష్, కమిటీ సభ్యులుగా మరెన్న, వన్నూరుస్వామి, అల్లాబకష్, తిప్పయ్య, అనిల్, ఎర్రిస్వామి లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రంగనాథ్ రైతులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త**



రక్త దానం నిర్వహిస్తున్న దృశ్యం

అయోధ్యకర సేవకులు కొఠారి సోదరుల సంస్మరణార్థం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం కళ్యాణదుర్గం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 61 మంది రక్తదాతలు తమ అమూల్యమైన రక్తం దానం చేసి ప్రాణదాత లుగా నిలిచారు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి ప్రసన్న భారతి పర్యవేక్షణలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశ్వ హిందు పరిషత్ లాంటి సంస్థలు సమాజానికి ఉపయోగపడే అనేక పనులతో పాటు, ఈ విధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం చాలా సంతోషదాయకం అన్నారు. ఆసుపత్రులలో సరైన సమయానికి రక్తం అందక అనేక మంది ఇబ్బందులు పడుతుంటారు. అప్పుడప్పుడు రక్తము సమయానికి అందక ప్రాణాలు కూడా కోల్పోయిన సంఘటనలు ఎన్నో సార్లు జరుగుతుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని ఇలా రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించుకొని నిలువ ఉంచుకోవడంతో ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర కళ్యాణదుర్గం రక్తదాతల సంఘ అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి మేనేజర్ సుధాకర్ ప్రభాకర్ రెడ్డి రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి ననాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త**



సభాస్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 8వ తేదీన కనకదాసు జయంతి సందర్భంగా కళ్యాణ దుర్గంకు విచ్చేస్తున్నారు స్థానిక టిడిపి నాయకులు ధర్మతేజ తో పాటు మిగిలిన నాయకులు శనివారం సభాస్థలి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 08న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు, విగ్రహ ఆవిష్కరణ కోసం విచ్చేస్తున్న యువ నాయకులు, విద్యా, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ వస్తున్నార ని తెలిపారు ఏడవ తేదీ సాయంత్రానికి కళ్యాణదుర్గం చేరుకుంటారని నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేకసమావేశాలు ఏర్పాటుచేసినట్లు వారుతెలిపారు. ప్రతిఒక్కరు కలసికట్టుగా పనిచేసిమంత్రి నారాలోకేష్ పర్యటనవిజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ధరమ్ తేజతోపాటు స్థానికనాయకులు శర్మాస్‌వలి గోళ్ళ వెంకటేశులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# “ సామాజిక సర్వే నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు





సామాజిక పత్రాలను చూపుతున్న విద్యార్థులు

**గుమ్మఘట్ట నవంబర్ 01 ప్రభాతవార్త**

కే.టీ.యస్.డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం వాలంటీర్లు 5వ రోజు కార్యక్రమంలో భాగంగా 75 వీరాపురం నందు ఇంటింటా తిరిగి సామాజిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిలో సామాజిక ఆర్థిక పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేశారు. దీని ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కు సామాజిక స్థితిగతులు తెలుస్తాయని ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ తెలియజేశారు. వృత్తిపరమైన, జీవనోపాధి పైన, విద్య పైన, ఇంట్లో వ్యక్తుల దురలవాట్లు మొదలైన అంశాల పైన సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరము ఆర్ డి టి స్కూల్ ముందు బాగాన ఉన్న అపరిశుభ్ర ప్రదేశాన్ని, మరియు స్కూలు లోపల విపరీతంగా పెరిగిన చెట్ల పొదలను, గడ్డిని తీసి పరి శుభ్రం చేసి ఆర్డిటి స్కూలు ఉపాధ్యాయుడు మల్లికార్జున మరియు పరిసర ప్రాంత ప్రజల యొక్క మన్ననలను పొందారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ఇలాంటి అపరిశుభ్ర పరిస్థితులు ఉంటే తప్పకుండా వ్యాధుల బారిన పడతారని, ఇక ఎప్పుడూ ఇలా ఉంచుకోవద్దని సూచనలు చేశారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం




ఎన్ ఎస్ ఎస్ ముగింపు సభలో పాల్గొన్న అధికారులు

**గుమ్మఘట్ట నవంబర్ 01 ప్రభాత వార్త**

గత ఏడు రోజులుగా కొనసాగుతున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం నేత్రపల్లి గ్రామంలో ఈరోజు ముగింపు సమావేశం జరిగింది. ఇంతకుముందు గ్రామంలో ఎన్. ఎస్. ఎస్.వాలంటీర్లు నేత్రపల్లిలో ప్రామాణిక సర్వే నిర్వహించారు. దీని ద్వారా ప్రతి ఇంటి సామాజిక, ఆర్థిక స్థితి గతులను వారు నమోదు చేశారు. దీని ద్వారా వాలంటీర్లు సామాజిక పరిస్థితులు తెలుసుకోవడానికి వీలవుతుందని ఎన్ఎస్ఎస్పిఒ జి కోదండరాములు తెలియజేశారు. మధ్యాహ్నం ప్రారంభమైన ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు ప్రసంగిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ కళాశాలకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. హెడ్మాస్టర్ కృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల పరిసరాలను మేము అంచనా వేసిన దానికంటే మరింత ఎక్కువగా వాలంటీర్లు శుభ్రం చేసినారనీ, వారికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు వాలంటీర్లు ఎన్ఎస్ఎస్పిఒ కోదండరాములు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రచార బేరి ప్రారంభించిన వైసిపి



రచ్చబండలో మాట్లాడుతున్న దీపిక

**హిందూపురం నవంబర్ 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్న క్రమంలో హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందస్తుగా ఎన్నికల ప్రచార భేరి ప్రారంభించింది. రచ్చబండ కోటి సంతకాల సేకరణ పేరుతో శనివారం నుంచి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు వార్డు సభలు ప్రారంభించారు. మునిసిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకునేందుకు సిద్ధమవుతోంది. హిందూపురం వైఎస్ఆర్సిపిలో తనకు వ్యతిరేకంగా పనిచేసిన అసమ్మతి నాయకులను పార్టీ నుంచి సస్పెన్షన్ చేయించి పూర్తి స్థాయి పట్టు సాధించిన దీపిక వేణు రెడ్డి అదే జోరుతో క్యాడర్ ను మమేకం చేస్తూ గ్రామాలు, పట్టణంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో హిందూపురంలో వైఎస్ఆర్సిపిలో ఏదైనా పదవి రావాలంటే ఖర్చు అయ్యేదని.. ఇప్పుడు అలాంటి సమస్యలేవి లేకుండా కష్టపడిన వారికి.. ప్రజల్లో తిరుగుతూ వైసీపీని బలోపేతం చేస్తున్న వారిని గుర్తించి పట్టణ జిల్లా రాష్ట్రస్థాయి పార్టీ పదవులు ఇవ్వడంతో వైసీపీ క్యాడర్లో కొత్త జోష్ కనిపిస్తోంది. ఇటీవల లేపాక్షిలో ఆ పార్టీకి చెందిన ఒకరిద్దరూ వైసీపీ ఇన్చార్జి దీపికను అడ్డుకునే హంగామా చేసినప్పటికీ పార్టీలో అది ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయింది. దీపిక వేణు రెడ్డికి అధిష్టానం నుంచి పూర్తిస్థాయి ఆశీస్సులు ఉండడంతో ఇలాంటి ఉడత బెదిరింపులను పట్టించుకునే లేదని స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఏపీలో కూటమి ప్రభుత్వం పాలన వైఫల్యాలను ఎండగడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసిపి ప్రజల్లో విస్తృత ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం మండలంలోని పూలకుంట గ్రామసభను నిర్వహించి కోటి సంతకాల సేకరణను చేపట్టారు. అదే విధంగా హిందూపురం పట్టణంలోని వార్డుల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించారు.

# అన్నదానానికి రూ.10.30 లక్షలు విరాళం

**హిందూపురం నవంబర్ 1 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న నవీన్

రాష్ట్ర సరిహద్దు అనుకొని కర్ణాటక లోని మధుగిరి రోడ్డులో ఉన్న దాల్వాటం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం జీర్ణోద్దార కుంబాభిషేక అన్నదానం కోసం డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నవీన్ రూ. 10.30 లక్షలను విరాళంగా అందజేశారు. గత నెల 30 నుంచి ఈనెల మూడో తేదీ వరకు వేడుకలు జరుగునున్నాయి. ఐదు రోజుల పాటు వేడుకల్లో పాల్గొనే భక్తుల అన్నదానం కార్యక్రమానికి ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ఏపీ టిడిపి నాయకులు




ప్రసంగిస్తున్న టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం సారథ్యం లోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్ తదితరులు హాజరయ్యారు. తమ ప్రభుత్వ గడిచిన వైసిపి ప్రభుత్వం లో అస్తవ్యస్తం అయినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉందని అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు అరబ్ దేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు అనువుగా ఉందని పరిశ్రమల స్థాపనకు కావలసినటువంటి నీరు, విద్యుత్తు, భూమి, మానవ వనరులు పుష్కలంగా ఉందని ఇక్కడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు కోసం పెట్టిన పెట్టుబడులు పెడితే లాభాలు తప్పకుండా వస్తాయని వారిని ఆకర్షిస్తూ పెట్టుబడులు పెట్టే విధంగా వారికి అన్ని వివరించి ఆంధ్ర రాష్ట్రానికి రప్పిస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ కూడా ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడ పారిశ్రామికవేత్తలతో సమావేశమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి కూటమి ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకుని ఇప్పటికే అమెరికా తర్వాత గూగుల్ సంస్థ విశాఖపట్నం వచ్చిందని మిగతా సంస్థలు పెట్టుబడులు పెడితే తద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతాయనే పారిశ్రామికవేత్తలకు వివరించి వారిని కూడా పెట్టుబడులు పెట్టే విధంగా ఆకర్షిస్తున్నారని చెప్పారు. ఓర్వలేని వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి కుటమి ప్రభుత్వం పైన బురద చల్లె కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు రావడం గర్వంగా ఉంది

**బెలుగుప్ప, నవంబర్ 1 ప్రభాతవార్త**



ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి కె.బి.మోక్షిత్‌సాయితో కళాశాల సిబ్బంది

శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ తిరుపతిలో కె.బి.మోక్షిత్ సాయి గవర్నమెంట్ సీట్ సాధించడం మాకు చాలా గర్వంగా ఉందని విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పదవ తరగతిలో బెలుగుప్ప 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఇంటర్మీడియట్ బైపీసీలో 956 మార్కులు శ్రీ చైతన్య విజయవాడలో సాధించి, నీట్‌లో 448 మార్కులతో ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీట్ శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ తిరుపతిలో సాధించాడు. ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చదివి ఎంబిబిఎస్ సీట్ సాధించిన కె.బి.మోక్షిత్ సాయి తల్లితండ్రులు కె.బి.శివప్రసాద్ కె.బి.శాంతిలను శ్రీ శ్రీనివాస్ విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయరాలు సుమ, పాఠశాల సిబ్బంది కలిసి పూలమాలవేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ఫోటో బహుకరించారు.

# సమాజానికి మార్గదర్శనం చేసిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

**మొదటిపేజీ తరువాయి...** మెరుగుపడతాయన్నారు. విప్ కాలవ



సభలో ప్రసంగిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



సభలో ప్రసంగిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

శ్రీనివాసులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చూపిన జీవన మార్గం అనుసరణీ యమన్నారు. నేటి సమాజంలో భార్యాభర్తలు చిన్న చిన్న విషయాలకు గొడ వపడి విడాకులు తీసుకొంటున్నారని మహర్షి వాల్మీకి రామాయణంలో చెప్పినట్లు భార్యా భర్తలు సీతారాములుగా అన్యూన్యంగా జీవించాలన్నారు. కింద, పైన ఎన్డీఏ ప్రభుత్వాలే ఉన్నాయి కాబట్టి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి వాల్మీకి జాతికి సహాయ పడాలన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ నమ్మిన వారికి అవసరమైతే ప్రాణమిచ్చేవారు వాల్మీకులని వారి అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. స్థానికంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, వాల్మీకి మహర్షి విగ్రహ దాత సి.వెంకటేశులు, ఏఎంసీ మాజీ ఛైర్మెన్లు బి.సి.మారెన్న, రేగటి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ గుర్రం సుధాకర్, మాజీ ఎంపీపీలు వి.సుంకరత్నమ్మ, బి.ప్రతాప్‌నాయుడు, బి. బ్రహ్మయ్య, కె.జె.కుళ్లాయప్ప, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బి.గౌతమ్‌కుమార్, వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు, నాయకులు ఎన్.విజయభాస్కర్ బి.రామాంజినేయులు, మోపిడి గోవిందు, లాయర్ శీనప్ప,ఇంద్రావతి సురేంద్ర, సూరి, ఆనంద్, బొక్కసం రాజశేఖర్, బెలుగుప్ప మల్లి, తిప్పయ్య తదితరులు పాల్గొనగా ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# పెన్షన్ల కోసం రూ.50,764 కోట్లు ఖర్చు పెట్టాం

**మొదటిపేజీ తరువాయి...** దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగి ఆధారాలు చెరిపేసారన్నారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారనీ, అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు , పార్టీ నడిపేందుకు అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరతీశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారనీ, ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి గురించి ప్రతిరోజు చెప్పుకోవాలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానన్నారు. రాయలసీమ ఫ్యాక్షన్ ను, హైదరాబాద్ లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశామని, అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారన్నారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉంది. ఓ ఛానల్ కూడా ఉంది. కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి మాకు ఛానల్ లేదు, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారు. వాహానాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్రానికి కూడా ఓ లేఖ రాస్తానని, పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయనీ , అన్నిటినీ బయటపెడతా మన్నారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. శనివారం ఓ ప్రయివేటు వ్యక్తి ఏర్పాటు చేసిన కాశిబుగ్గ వెంకటేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోవడం, 5 మంది గాయ పడడం చాలా బాధాకర మన్నారు. ప్రాణాలు చాలా ముఖ్యం మని, మనం కూడా బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇందుకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మ శాంతి కలగాలనీ ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా దేవుని సన్నిధిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ 2 నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ , చేనేత జౌళి శాఖ జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మోర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

# 3 న విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజకు తరలిరండి

## కమిటీ అధ్యక్షులు వైసీ చంద్రశేఖర్

**హిందూపురం నవంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని సూగూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మైదానంలో 45 అడుగుల ఏకశిలా భారీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం సోమవారం నిర్వహించనునట్లు కమిటీ చైర్మన్ వైసీ చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం ఉదయం 5:30 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. అదేవిధంగా ఆలయ నూతన పాలకమండలి అధ్యక్షులుగా తనతోపాటు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు సమస్త హిందు బంధువులు అందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఆలయ మైదానం ప్రహరీ గోడ నిర్మాణం కూడా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

# కదిరి గడ్డకు పులివెందుల అడ్డాకు సాగునీరు తాగునీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే

**మొదటిపేజీ తరువాయి...** అన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా మాల్యాల నుంచి కుప్పానికి నీరు ఇచ్చాం.. ఈ సీమలో జిల్లా అభివృద్ధికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు.. మడకశిరలో సోలార్ పార్కు ఏర్పాటు కృషి చేశారన్నారు.. పరిపాలనా దక్షుడు చంద్రబాబు నాయుడు.. స్థిరమైన నాయకుడు అధికారంలో ఉండాలి.. తమ ప్రభుత్వాన్ని 20 ఏళ్ళు అధికారంలో ఉంచేలా సహకారం అందించాలి.. 20 ఏళ్ల అధికారంలో ఉంటే భారతదేశంలో రాష్ట్రంను అగ్రగామిగా ఉంచేందుకు అవకాశం ఉంటుంది.. ఎంపీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంది మొక్కజొన్న పంటలను పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**రొద్దం. నవంబర్ 1 ప్రభాతవార్త**



పంటలను పరిశీలిస్తున్న మంత్రి సవిత తెదేపా నాయకులు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత శనివారం ఉదయం కంది మొక్క జొన్న పంటలను పరిశీలించడం జరిగింది మండల పరిధిలోని కుర్లపల్లి పరిసర ప్రాంతాల్లో రైతులు సిద్దన్న వీర చిన్నప్ప వేసినా కంది మొక్కజొన్న పంటలను పరిశీలించి ఏ విత్తనాలు వేస్తున్నారు ఒక ఎకరానికి ఎంత దిగుబడి వస్తుంది ఏ ఏ మందులు పిచికారి చేస్తున్నారు ఖర్చు ఎంత అవుతుంది ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుంది ఈ ఏడాది పంటలు ఆశా జనకంగా ఉన్నాయా లేదా వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి రైతులకు మెలకువలు తెలియజేస్తున్నారా లేదా అనేది ఆరా తీయడం జరిగింది రైతులు తెలియజేస్తూ ఏ పంట వేసిన అధికారులు ఈక్రాప్ చేసి పంట నమోదు చేసుకుంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు చంద్రమోళి చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి వీరాంజనేయులు తిరుపాల్ నాయుడు ఉమాశంకర్ జి నరసింహామూర్తి ఆదిశేషు రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెగిపోయిన రోడ్డు కు మరమ్మత్తు లు చేయించిన కన్వీనర్

**బ్రహ్మ సముద్రం నవంబర్ 1 ప్రభాతవార్త**



తెగిపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బ్రహ్మ సముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు వేపలపర్తి వేదావతి నదిలోగత నాలుగు రోజులుగా ప్రవహించిన నీటి ఉధృతికి రోడ్డుకొట్టుకుపోగా స్పందించి కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆగమేఘాలపై ట్రాక్టర్లతో మట్టి వేయించి రోడ్డు చదును చేయించి ప్రజల యొక్క రాకపోకలకు అంతరాయం కలుగ కుండా రిపేరుచేయించడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న ఉషాశ్రీ చరణ్ రోడ్డు తెగిపోయి ప్రజలు నెలలకొద్దీ అష్ట కష్టాలు పడితే తాత్కాలికంగా మరమ్మతులు చేయించి మరమ్మతులు చేయించి ప్రభుత్వం నుండి బిల్లులు దోచుకున్నారని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనా ఉద్దేశంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజలకు ఇబ్బంది కలగకూడదు అన్న ఉద్దేశంతో తొందరగా రోడ్డురిపేరు చేయించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ శివపార్వతి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం

**కనేకల్లు నవంబర్ 01 ప్రభాతవార్త**



శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేనీ ఆహ్వానిస్తున్న ఆలయ సభ్యులు

కణేకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీచిక్కణ్ణేశ్వర స్వామి దేవాలయంలో 5వతేదీన జరిగే పార్వతి వరవేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు ని ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన బుధవారం సాయంత్రం 6 గంటల నుండి 7 లోపు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుగునని తెలిపారు . కార్తీక మాసం శివపార్వతులకు అతి శ్రేష్టమైనది ఇష్టమైనది ఈ కార్తీకమాసంలో శివపార్వతులకు కళ్యాణం చేయడం అన్నది ఆ దైవ సంకల్పమే అన్నారు. ఈ దైవ కార్యములో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆనందరాజులు లాలెప్ప బీటీ రమేష్ నాగరాజు నాగరాజు స్వామి బారిక వన్నూరు స్వామి ముక్కన్న గోవిందు కుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పీఏబీఆర్ నుండి దిగువకు నీటి విడుదల నిలిపివేత..!

## -స్పిల్‌వే గేట్లన్నింటినీ మూసివేసిన అధికారులు

## -పరిశీలించిన ఇరిగేషన్‌శాఖ ఎస్ఈ పి.సుధాకర్‌రావు

**ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త**



పీఏబీఆర్‌లో నీటి మట్టాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ పి.సుధాకర్‌రావు, ఈఈ జి.శశిరేఖ, డీఈఈ ఎం.వెంకటరమణ

డా॥కె.ఎన్.పెన్న హోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నుండి దిగువరకు నీటి విడుదలను శనివారం అధికారులు పూర్తిగా నిలిపివేశారు. డ్యాంలోకి కేవలం 160 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో స్పిల్‌వే గేట్లను మూసివేశారు. డ్యాంలో నీటి మట్టాన్ని ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సుధాకర్‌రావు, ఈఈ జి.శశిరేఖ, డీఈఈ ఎం.వెంకటరమణ పరిశీలించారు. డ్యాం పూర్తి నీటి నిలువ సామర్థ్యం 11.000 టీఎంసీలు (443 మీటర్లు) కాగా ప్రస్తుతం డ్యాంలో 5.214 టీఎంసీలు (435.500 మీటర్లు) నీరు నిలువ ఉందన్నారు. శనివారం నాటికి డ్యాంలోకి 160 క్యూసెక్కుల నీరు వస్తుండగా హెచ్ఎల్‌సీ ద్వారా 100 క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా 60 క్యూసెక్కులు చేరుతోంది. అవుట్ ఫ్లో 1,550 క్యూసెక్కులు ఉండగా కుడి కాలువ ద్వారా 35 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికి 885 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా ఎంపీఆర్‌కు 550 క్యూసెక్కులు, తాగునీటికై 55 క్యూసెక్కులు, ఎవాబిరేటింగ్, గ్యాలరీ ద్వారా 25 క్యూసెక్కులు వెళుతోందని వివరించారు.



డ్యాం స్పిల్‌వే గేట్లను మూసివేసిన దృశ్యం

# ఐద్వా ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా

**గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త**

ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, రంగమ్మమాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు,స్టాఫ్‌నర్సుల సంఖ్యను పెంచి గర్భవతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుండి కాన్పులకు వచ్చే గర్భవతులకు రాత్రి వేళల్లో స్టాఫ్‌నర్సులు కాకుండా ప్రసూతి వైద్యనిపుణులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు గైనకాలజిస్టులు అందుబాటులోఉండి గర్భవతులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. రోగులపట్ల నిర్లక్ష్యం వహించకుండా వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మీబాయి, షకీరా, సరస్వతి, ప్రభావతి, పూర్ణిమ, జ్యోతి పాల్గొన్నారు.

03ATP01_03ATP01.qxd 01-11-2025 PM 11:01 Page 1



## వైఎస్సార్‌సిపి లీడర్లకు వివాహ పత్రికలు అందజేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే



వైఎస్ఆర్‌సిపి నాయకులకు పత్రికలను అందజేస్తున్న దృశ్యం

**రాప్తాడు, నవంబర్ 1 ప్రభాతవార్త**

తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి వివాహానికి రావాలంటూ పలువురు వైఎస్సార్‌సీపీ లీడర్లను రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు. శుక్రవారం జిల్లాలోని ఎంఎల్సీ మంగమ్మ,మాజీ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ, హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ టిఎన్.దీపిక వేణురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధు మతి రెడ్డి, తదితరులకు వివాహ ఆహ్వానపత్రికలు అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు.

## ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, సురక్ష బీమా యోజన ప్రజలంతా వినియోగించుకోవాలి

కెనరా బ్యాంక్ రీజినల్ సెక్షన్ మేనేజర్ మణిదీపిక





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త**

ఈరోజు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నందు కెనరా బ్యాంక్ ఫైనాన్స్ వారి ఆధ్వర్యంలో కురుకుంట గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రధానమంత్రి సురక్ష ఇన్సూరెన్స్ యోజన గురించి వివరించి దాదాపు 50 మంది కుటుంబాలకు అకౌంట్స్ కి నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మణిదీపిక మరియు ఫైనాన్సర్ లిటరసీ సభ్యురాలు భ్రమరాంబిక మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద సున్నా ఖాతాతో అకౌంట్ ని ప్రారంభించడం వలన వారికి లక్ష రూపాయల ఓవర్ డ్రాఫ్ సౌకర్యం మరియు ఏటీఎం చార్జీలు లేకుండా అకౌంట్ నందు నగదు లావాదేవీలు జరపవచ్చని ఇదే అకౌంట్ నందు కేవలం 20 రూపాయలు చెల్లించిన కో ప్రధానమంత్రి సురక్ష ఇన్సూరెన్స్ యోజన ద్వారా రెండు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పొందవచ్చని ఇన్సూరెన్స్ సంబంధించిన అమౌంట్ ని ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు చెల్లించడానికి ముందుకు రావడం హర్షనీయమని తెలిపారు

## ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంను కార్యదర్శి పి.రమ ఆధ్వర్యంలో త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మరించుకుంటూ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యదర్శి మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవియైన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంను నవంబరు 1వ తేదీగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న, అసిస్టెంట్ లైబ్రేరియన్ డి.గోవిందు, జూనియర్ అసిస్టెంట్స్ హెచ్.రామాంజనమ్మ, జిఎం భాష, శిరీష, ముత్యాలమ్మ శివమ్మ తదితరులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ఎన్టీఆర్‌భరోసా పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న డేగల కృష్ణమూర్తి

**శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ సూచనల మేరకు గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచు డేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1వ తేది ఉదయం 7 గంటలకే పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీనివాసులు, నవీన్, నాగార్జున, టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు, గొంగటి ఓబుళపతి, డేగల ఓబుళపతి, వడ్డే రామాంజినేయులు, డేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల ఆకస్మిక తనిఖీ



చీనీ మొక్కలను పరిశీలిస్తున్న పిడి సలీం బాషా

**శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో జరుగుతున్న పలు ఉపాధిహామీ పనులను శనివారం డ్వామా పిడి సలీం బాషా, ఏపిడి ఆయేషాలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారం పాండ్లు, పశువుల నీటి తొట్టెల నిర్మాణాలను పరిశీలించారు. అదే విధంగా చీనీ చెట్ల సాగు, గోకుళం షెడ్లను పరిశీలించి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసి దామోదర, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో పాల్గొన్న ఎస్ ఈ

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 1 ప్రభాతవార్త**



విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో మాట్లాడుతున్న ఎస్ ఈ



అవినీతికి పాల్పడమని ప్రమాణం చేస్తున్న అధికారులు

విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా అనంతపురం పట్టణంలోని పవర్ ఆఫీస్ నందు విద్యుత్ శాఖ మరియు విజిలెన్స్ మరియు ఏపీ టి ఎస్ పోలీస్ స్టేషన్ వారు సంయుక్తంగా నిజాయితీ ప్రమాణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అధికారులు మరియు సిబ్బంది అవినీతి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని, ప్రతి కార్యాచరణలో నిజాయితీ, పారదర్శకత, న్యాయబద్ధతను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అనంతపురం సర్కిల్ ఎస్ ఈ శేషాద్రి కుమార్ మాట్లాడుతూ అవినీతి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పెద్ద అడ్డంకి అని, ప్రతి ఒక్కరు తమ పనులను నిజాయితీగా, బాధ్యతగా చేయడం ద్వారా మాత్రమే అవినీతిని నిర్మూలించగలమని, ఈ దిశగా విజిలెన్స్ అవగాహన వారం ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ ఈఈ రమేష్, ఏ పి టి ఎస్ సీఐ విశ్వనాథ్ చౌదరి , కమర్షియల్ విభాగపు ఏడిఈ రామకృష్ణ, విజిలెన్స్ పోలీసు అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతమైన పాలన అందిస్తున్న చంద్రబాబు

- రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మెన్ వెంకటశివుడుయాదవ్
- టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి పెన్షన్ల పంపిణీ



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్న వెంకటశివుడుయాదవ్.

**పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం అభివృద్దిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మెన్, తెలుగుదేశంపార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులతో కలిసి శనివారం రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మెన్ వెంకటశివుడుయాదవ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రతే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రానికి మార్గదర్శకులు అని కొనాయాడారు. ఎన్డీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని రాష్ట్రంలోని ఏదో ఒక గ్రామంలో ముఖమంత్రి చంద్రబాబునాయుడు ప్రతినెల పెన్షన్ల పంపిణీకి హాజరవుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. అనంతరం పెన్షన్ లబ్దిదారులతో కొద్దిసేపు ముచ్చటించిన వెంకటశివుడుయాదవ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈకార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌస్‌ఫీర, నాయకులు పెరుమసాని రామాంజనేయులు, కరూరు శివశంకర్, గాధిలింగగౌడ్, కత్రిమల వెంకటేష్‌చౌదరీ, హమాలీ గోపాల్, తిమ్మప్ప, ప్రతాఫ్, బాబావళి, శిరిసాటి లక్ష్మినారాయణ, యువనాయకులు రవి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



పింఛన్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

**కూడేరు, నవంబర్ 1 ప్రభాతవార్త**

పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కూడేరు మండల టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు స్థానిక నాయకులతో సచివాలయ అధికారులతో కలిసి నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త పెన్షన్లను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు అంకే శీన మరణించిన రెండు నెలలకు ఆయన భార్య అంకే అనితకు పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు శ్రీనివాసులు, ఏపీవో పోలేరయ్య, టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, శ్రీధర్, ఆయా గ్రామాల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కూడేరులో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**కూడేరు, నవంబర్ 1 ప్రభాతవార్త**



బైరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం మండల వైయస్సార్సీపీ కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఉరవకొండ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, సంతకాల సేకరణ తర్వాత గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొనాలని వారు కోరారు.

## పారదర్శకంగా అర్హులకు పెన్షన్ల పంపిణీ

జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్



కురుకుంటలో పెన్షన్ పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్.

**అనంతపురంరూరల్ ,నవంబర్ 01 ప్రభాతవార్త**

అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగించడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట వైయస్సార్ కాలనీలో పలువురికి ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ పెన్షన్లను స్వయంగా తన చేతుల మీదుగా వివిధ రకాల పెన్షన్ల నగదును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి నెల పెన్షన్లు అందుతున్నాయా అని లబ్ధి దారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. దీనిపై లబ్ధిదారుడు రమేష్ స్పందిస్తూ సచివాలయ ఉద్యోగ సిబ్బంది స్వయంగా వచ్చి ఇంటి వద్దనే పెన్షన్లు అందిస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పలువురు కాలనీవాసులు కలెక్టర్ ని కలిసి డ్రైనేజీ పనులు చేపట్టాలని రోడ్ల వెడల్పు చేసి కాలనీలో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కాలనీ వాసుల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో297363మందిలబ్ధిదారులకు సుమారు రూ. 124.84 కోట్లను ఈరోజుప్రభుత్వంతరపునఅర్హులందరికీ పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం కురుగుంట వైయస్సార్ కాలనీలోని 4157 లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా రూ .24, 22000లను ఈరోజు సాయంత్రం లోగా కాలనీలో ఉన్న లబ్ధిదారుల ఇంటి వద్దకువెళ్లి పూర్తి స్థాయిలో పెన్షన్లను అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీదేవి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఎంపీడీవో దివాకర్, రూరల్ తాసిల్దార్ మోహన్ కుమార్, గ్రేడ్ 2 పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి, విద్యుత్ శాఖ ఏఈ సోమశేఖర్, హౌసింగ్ ఏఈ సంపత్ కుమార్, అంగనవాడి సూపర్వైజర్ భారతి, వీఆర్వో రామకృష్ణ, అంగనవాడి టీచర్ శిరీష, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలపై దాడులు తగదు

- దొంగతనాలు,అల్లర్లు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి



దేవాలయాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**నార్పల, నవంబర్ 1 ప్రభాతవార్త**

దేవాలయాలపై దాడులు జరపడం సరి కాదని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో మారెమ్మ దేవాలయంలో శుక్రవారం రాత్రి అమ్మవారి విగ్రహం పగల కొట్టడంతో పాటు హుండీ చోరీ జరిగింది. విషయం తెలుసుకున్నా రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి మారెమ్మ దేవాలయం వద్దకు చేరుకుని అమ్మవారి విగ్రహాన్ని,పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్పల ప్రజలు ఎంతో భక్తిగా కొలిచే మారెమ్మ అమ్మవారి దేవాలయంలో హుండీలో నగదు చోరీ చేసి, విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా దొంగతనాలు, దోపిడీలు అధికమవుతున్నాయన్నారు. శింగనమల నియోజక వర్గంలో లా అండ్ ఆర్డర్ ఏమైందో, దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు ఆపలేకపోతున్నారన్నారు.ఎక్సైస్ శాఖ ఏమైందో విచ్చలవిడి బెల్టుషాపులు వెలిసిన నిలవరించలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు మొద్దు నిద్ర వీడి దేవాలయాలపై దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్లన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. అలాగే దెంగతనాలు,అల్లర్లు ఆపాలన్నారు, బెల్టుషాపులు అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర,మండల కన్వీనర్ ఖాదర్ వలిఖాన్,ఎంపీపీ నాగేశ్వరావు,మండల ప్రధాన కార్యదర్శి బాలనాగి బయన్న, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,గూగుడు శివశంకర్ రెడ్డి,శివారెడ్డి,చికెన్ గోపాల్,రవీంద్రగౌడ్ పాల్గొన్నారు.

## పల్లెల్లో పింఛన్‌ల పండగ



పి.యాలేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

**ఆత్మకూరు నవంబర్ 1 ప్రభాతవార్త**

పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని టిడిపి నాయకులు అన్నారు.శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో యంపిడిఓ లక్ష్మినరసింహ,టిడిపి నాయకుల అధ్వర్యంలో నిర్వహించారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో నవంబర్ నెలకు గాను 5770 పింఛన్లుకు రూ,2 కోట్ల 50 లక్షల 43 వేలు రూపాయాలు రావడం జరిగిందని ఇందులో 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నర సింహ, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులరెడ్డి,హిందూపురం పార్ల మెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,నియోజకవర్గ వాల్మీకి సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డే నాగేంద్ర,కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు హనుమప్పచౌదరి,పి.యాలేరు బూత్ కన్వీనర్ జయశీల, టిడిపి నాయకులు లోకనాధ్‌రెడ్డి,బోయ బొమ్మయ్య, మెకానిక్ మహేష్, కురుబ సోమశేఖర్,ఎర్రిస్వామి,ఎగ్గిడిఓబుళతి,ఆంజినేయులు,హనుమప్ప పాల్గోన్నారు.

## నేటి నుంచి సికె.నాయుడు క్రికెట్ టోర్నీ



క్యాప్టెన్లతో సమావేశమైన ప్రతినిధులు

**అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త**

అనంతపురం క్రికెట్ మైదానం వేదికగా ఆదివారం నుంచి నాలుగు రోజులపాటు కల్నల్ సికె.నాయుడు ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆంధ్రక్రికెట్ అసోషియేషన్, పాండిచ్చేరి క్రికెట్ అసోషియేషన్ టీంల మధ్య కల్నల్ సికెనాయుడు ట్రోఫీ మ్యాచ్‌లు ఆదివారం రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇరు జట్లు ఆర్డిటి క్రీడా మైదానానికి చేరుకుని ప్రాక్టీస్‌ను మొదలు పెట్టాయి. అదే విధంగా బిసిసిఐ ప్రతినిధులు కూడా గ్రౌండ్, పిచ్‌లు, సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఏడిసిఐ కార్యదర్శి భీమలింగారెడ్డి పేర్కొన్నారు. ఇరు జట్ల క్యాప్టెన్లు, మేనేజర్లతో టోర్నీ ప్రతినిధులు శనివారం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## ఆర్‌సిడిఎస్ జిల్లా అధ్యక్షునిగా కోన రాజారెడ్డి



కోన రాజారెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త**

రెడ్డి కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షునిగా కోన రాజారెడ్డి నియమితులయ్యారు. రెడ్డి కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ఈ మేరకు కోనా రాజారెడ్డికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కోన రాజారెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి రెడ్డి కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొఐటీ జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ల సమస్యలపై అవగాహన ఉందని, రెడ్ల ఐక్యతకు రెడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నేతలు ఆయనను అభినందించారు.

## బ్యాంక్ కాలనీలో 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

**సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా**



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా

**అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని బ్యాంక్ కాలనీలో రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తుండడంతో ఆ సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంక్ కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తుడంతో గత కొన్ని ఏళ్లగా బ్యాంక్ కాలనీలో సీసీ రోడ్డు లేక అనేక సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని, కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి, అదేవిధంగా అనంత అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ ఎన్నిక కావడంతో మా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడంతో ఆయన వెంటనే కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటుకు రూ 60 ఎన్ ఆర్ జి ఎఫ్ నిధులను కేటాయించి నేడుకాలనీలోసిసిరోడ్ఏర్పాటుకు పనులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని మా ఏళ్లనాటి సమస్య పరిష్కరించినందుకు అటు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌కు, ఇటు పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లాకు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాలనీ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ బ్యాంక్ కాలనీలో సిసి రోడ్డు లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నామని కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరగా వారి సమస్యను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,దృష్టికితీసుకుపోవడంతో ఆయన వెంటనే బ్యాంక్ కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రబ్బర్. 60 లక్షల ఎన్ఆర్జి ఎఫ్ నిధులతో బ్యాంక్ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు ప్ర పనులనుప్రారంభించడం జరిగిందన్నారు.

## ఘనంగా ఉత్తాన ఏకాదశి

**పామిడి, నవంబర్ 01 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి, శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి, రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయాల్లో ఉత్తాన ఏకాదశని శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేక, అర్చనలతో పూజలు చేపట్టారు. విష్ణు సహస్ర నామ పారాయణం గావించి స్వాముల వారి ప్రాకార ఉత్సవాలను జరిపారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న స్వాముల వారిని దర్శించుకున్న భక్తులు పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వాముల వారి కృఫకు పాత్రులయ్యారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా అనంతపురం నగరంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాయలసీమ పొలిటికల్ చైర్మన్, మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్సిపి జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి వంకదారు వెంకటకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన కోసం చేసిన కృషి, ప్రాణత్యాగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ కార్యాలయము, అనంతపురము

**బంగారు నగల వేలం ప్రకటన**

| క్రసం | ఖాతానెంబరు | ఖాతాదారుని పేరు | బరువు గ్రా॥ |
|---|---|---|---|
| | | **ఎ.నారాయణపురము శాఖ, వేలం తేది:14.11.2025** | |
| 1. | 280216540002898 | వడ్డె మంజుల లక్ష్మినారాయణ, డోర్.నెం.5-486ఎ, 5వ రోడ్డు, అనంతపురము | 43.80 |
| 2. | 280216630000241 | వడ్డె మంజుల లక్ష్మినారాయణ, డోర్.నెం.5-486ఎ, 5వ రోడ్డు, అనంతపురము | 91.80 |
| | | **జార్జిపేట శాఖ, వేలం తేది:14.11.2025** | |
| 3. | 128516540004519 | పన్నెకట్టు హుసేన్ బాష, తండ్రి:పన్నెకట్టు హాజీపీర డోర్.నెం.1-231, 2వ రోడ్డు, అనంతపురము. | 10.00 |
| 4. | 128516540005177 | హరిజన సుంకురత్నమ్మ, తండ్రి:పన్నెకట్టు హాజీపీర డోర్.నెం.1-231, 2వ రోడ్డు, అనంతపురము. | 8.00 |
| 5. | 128516630002438 | హరిజన సుంకురత్నమ్మ, తండ్రి:హరిజన నల్లప్ప డోర్.నెం.1-2-125ఎ, ఇందిరాగాంధీ నగర్, అనంతపురము. | 12.3 |
| | | **కణేకల్ శాఖ, వేలం తేది:14.11.2025** | |
| 6. | 080216540009032 | సిద్ధన్న, తండ్రి:హరిజన కొల్లారప్ప, 5-69, గోపులపురము | 29.6 |
| | | **మెయిన్ రోడ్ శాఖ, గుంతకల్లు, వేలం తేది:14.11.2025** | |
| 7. | 773206540018196 | ముల్ల అఫ్జల్, డోర్.నెం.20-307, దర్గా స్ట్రీట్, గుంతకల్లు | 11.00 |
| 8. | 773206630002308 | షేక్ అన్వర్ హుసేన్, షేక్ పీరా హుసేన్ డోర్.నెం.6-2909, టిబి రోడ్డు, భాగ్యనగర్, గుంతకల్లు | 36.00 |
| 9. | 773206630002309 | షేక్ అన్వర్ హుసేన్, షేక్ పీరా హుసేన్ డోర్.నెం.6-2909, టిబి రోడ్డు, భాగ్యనగర్, గుంతకల్లు | 43.00 |
| | | **మోరబాగుల శాఖ, వేలం తేది:14.11.2025** | |
| 10. | 215116540007947 | షగ్గు, డోర్.నెం.3-9ఎ, బి.సి. కాలని, గుని మోరుబాగుల, గుడిబండ | 15.7 |
| | | **యల్లనూరు శాఖ, వేలం తేది:14.11.2025** | |
| 11. | 065716540005816 | తొట్టి బాబ ఫకృద్దీన్, తండ్రి: మహమ్మద్ జాఫర్, యల్లనూరు, అనంతపురము | 18.9 |

గమనిక: ఎటువంటి కారణం తెలుపకనే వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.వేలం నియమనిబంధనల కొరకు బ్రాంచి మేనేజర్లను సంప్రదించవలెను.

వేలం సమయం: సా॥4.00 గం॥లకు

తేది: 01.11.2025 సం/- చీఫ్ మేనేజర్, రీజనల్ ఆఫీస్, అనంతపురము

04ATP13_04ATP13.qxd 01-11-2025 PM 10:59 Page 1



## 1వ తేది ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది

**- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత- డ్వామా, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాటిని సంరక్షించాలన్న ఎమ్మెల్యే**





వృద్దులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం, మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త**

ప్రతి నెల 1వ తేదిన తలుపు తట్టి ఇంటి వద్దకే పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ కేంద్రంలో ఆమె శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేస్తూ.. వారితో కాసేపు ముచ్చటించారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తున్నారా.. ఎవరైనా పింఛన్లకు డబ్బు తీసుకుంటున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. తమతో ఎక్కడా డబ్బులు తీసుకోవడం లేదని.. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, దివ్యాంగుల్లో ఎక్కడ చూసినా సంతోషం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**1500మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత :** నసనకోట గ్రామంలో పింఛన్ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే సునీత మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని దుర్గమ్మ దేవస్థానం సమీపంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా నీటి యజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో 15ఎకరాలలో 1500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వేప, చింత, ఉసిరి మొక్కలను ఎమ్మెల్యే సునీత స్వయంగా నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్, డ్వామా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రస్తుతం నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత గ్రామస్థులు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మనం నాటే మొక్కలు రేపు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఆదాయాన్ని కూడా తెస్తాయన్నారు. డ్వామా, ఎన్ఆర్ఈజీఎస్ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రంలో సుపరిపాలన

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపుతో ప్రతి ఒక్కరి మొహాల్లో చిరునవ్వులు**
**పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి

**నల్లమాడ నవంబర్ 01 ప్రభాతవార్త,**

రాష్ట్రంలో పేదలకు పెన్షన్ల పంపిణీతో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చారుపల్లి ,బడావాండ్లపల్లి ,రెడ్డిపల్లి, కొత్తపల్లి తండా ,వెళ్ళమద్ది , కొండకింద తండా గ్రామాల్లో ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశంలోనే అధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పెన్షన్లు రెట్టింపు స్థాయిలో పెంచడంతో ప్రజల మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అలాంటి మంచి ప్రభుత్వాన్ని ,పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రజలకు మంచి సుపరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఈ రాష్ట్ర అభివృద్ధిని తన భుజ స్కందాలపై వేసుకొని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, నల్లమాడ మండలం కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్, సింగిల్ విండో అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, దొన్నికోట కేశవ రెడ్డి, బుట్టి నాగభూషణం, రిటైర్డు టీచర్ కనుముక్కల లక్ష్మన్న , లక్ష్మీనారాయణ, మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అరవింద్ ;మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మణి కుమారి, బయారెడ్డి,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో మరింత అభివృద్ధి, సంక్షేమం

**మొంథా తుఫానును ధీటుగా ఎదుర్కొన్న ఘనత కూటమి ప్రభుత్వానిది**
**చంద్రబాబు ముందుచూపు వల్ల మొంథా తుఫాను వల్ల నష్టం తక్కువే**



లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త.**

మడకశిర మండలం, ఆమిదాల గొంది పంచాయతీలోని ఎగువ రామగిరి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు. శనివారం ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. మంచానికే పరిమితం అయినా వారిని సైతం ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అద్భుతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తుందని పెన్షనర్లకు ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల వచ్చిన మొంథా తుఫాను సమయంలో కూడా ఎలాంటి ప్రాణనష్టం కలుగకుండా చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు ముందస్తు చర్యలు తీసుకుని నష్టాన్ని తగ్గించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నిత్యావసరాల సరుకులతో పాటు ఒక్కో వ్యక్తికి వెయ్యి రూపాయలు కూడా ఇచ్చి ఇంటికి క్షేమంగా పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు కె సొంతం అని గుర్తు చేశారు. పెన్షనర్లు అందరూ చంద్రబాబు కు అండగా ఉండాలని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే రానున్న కాలంలో మరింత సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, పట్టణ కన్వీనర్ నాగరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్త, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33/11కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

**- లోవోల్టేజ్ సమస్య నుండి ప్రజలకు విముక్తి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని కసాపురం రోడ్డు మైనారిటీ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం ప్రారంభించారు. అనంతరం ఈఈ పద్మనాభపిళ్ళై అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం సబ్ స్టేషన్లను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలకు లో వోల్టేజ్ సమస్య తలెత్తకూడదని ఓబులాపురం, గుంతకల్లులో నూతన సబ్ స్టేషన్లను నిర్మించామన్నారు. జిల్లా మారి వచ్చిన నన్ను 45 రోజుల్లో గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని పేర్కొన్నారు. నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో 23 ఏళ్లుగా జరగని కలశ ప్రతిష్ఠ తన హయాంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. కసాపురం రోడ్డు సత్యనారాయణ పేట, ధర్మవరం ఫ్లైఓవర్ బ్రిడ్జిలను ఏడాదిలో పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా 2 కోట్ల వ్యయంతో నిర్మించిన సబ్ స్టేషన్ నుండి పిరమిడ్, మిలటరీ కాలనీ, సంతోష్ నగర్, చెన్నప్ప కొట్టాల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా కానుంది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యుగంధర్‌చౌదరి, ఏడీఈ నాగేంద్రకుమార్, కన్స్ట్రక్షన్ ఏడీఈ రంగస్వామి, డి1 సెక్షన్ ఏఈ ప్రసన్నకుమార్, లైన్ ఇన్స్పెక్టర్ రామదాసు, లైన్‌మెన్ రామాంజనేయులు, కౌన్సిలర్ మెహరున్నిసాబేగం, మాజీ కౌన్సిలర్ అంజి, నాయకులు చికెన్ జగన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే 2వ వార్డు పక్కిరప్ప కాలనీలో సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**- 13 నుంచి 23 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**



శత జయంతి ఉత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

**కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ఈ నెల 13వ తేది నుంచి 23వ తేది వరకు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పెద్దన్నవారిపల్లి ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు మంత్రులు పయ్యావులకేశవ్, అనగానిసత్యప్రసాద్, సవిత, కందులదుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మంత్రుల కమిటీ శత జయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుందన్నారు. ఓఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతకంటే ముందే పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికిన మంత్రులు ఎమ్మెల్యేలు



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి సవితమ్మ

**తలుపుల,నవంబర్01, ప్రభాతవార్త:**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమానికి తలుపుల మండలం పెద్దన్నవారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి హెలి ప్యాడ్ వద్ద మంత్రులు రెవిన్యూ శాఖ మాత్యులు, జిల్లాఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, జిల్లా కలెక్టర్ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ,సువర్ణ, ఆనంద్ కుమార్,మహేష్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు.

## ఆలయాల పవిత్రతను కాపాడతాం: కాలవ

**రాయదుర్గం నవంబర్ 01ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మురిడి ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడికి న్యాయం చేయాలనే విషయంలో తాను ఇచ్చిన లేఖ పై వివాదం చెలరేగడం తనకు చాలా బాధ కలిగించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ అంశంపై సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న వివాదంపై ఆయన శనివారం మీడియాకు వివరణ ఇచ్చారు. అనంతశయన అనే అర్చకుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి హీరేహాల్ పోలీస్ స్టేషన్లో గతంలో కేసు నమోదయిందన్నారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో అతన్ని ఆలయ అర్చకత్వం నుంచి సస్పెండ్ చేశారన్నారు. ఆ తరువాత భార్య భర్తలు ఇద్దరు రాజీపడి కోర్టులో కేసు కొట్టి వేసిన తర్వాత తమ కూతురుతో కలసి తనవద్దకు పలుమార్లు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవడానికి సహాయం చేయమని విన్నవించారన్నారు. గతంలో తన ప్రవర్తన సక్రమంగా లేని కారణంగా సస్పెన్షన్ కు గురైన వ్యక్తికి లేఖ ఇవ్వనని తాను చెప్పానన్నారు. తర్వాత ఆ గ్రామ నాయకులు, మండల నాయకులు లేఖ ఇమ్మని చెప్తే ఐదు నెలల క్రితం లేఖ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక పవిత్రమైన ఆలయంలో అర్చకత్వం చేసే విషయంలో వివాదం ఉన్నప్పుడు లేఖ ఇచ్చి ఉండకపోయి ఉంటే బాగుండేదన్నారు. అయితే లేఖ ఇచ్చినంత మాత్రాన ఆలయంలో అతన్ని అర్చకుడిగా పునఃనియామకం జరగలేదని స్పష్టం చేశారు. ఐదు నెలల క్రితం ఇచ్చిన ఆ లేఖ పైన అధికారులతో తదుపరి ఎలాంటి సంభాషణలు తాను జరపలేదన్నారు. ఒకవేళ నిజంగా నియామకం జరిగి ఉంటే అది మరింత బాధ కలిగించే అంశంగా ఉండేదన్నారు. అలా జరగలేదు కాబట్టి ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్ల లేదని వివరించారు. దీనిపై కొందరు వివాదం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అయినా ఇది నైతిక ప్రవర్తనకు సంబంధించిన అంశం కాబట్టి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఓ ప్రజాప్రతినిధిగా తనపై ఉందన్నారు. ఎవరైనా ఫిర్యాదుదారులు, ప్రజలు ఇబ్బందిలో సాయం కోరినప్పుడు సహాయం చేసే క్రమంలోనే ఈ లేఖ కూడా ఇవ్వడం జరిగింది మినహా దాని వెనుక ఎలాంటి ఆర్థిక, స్వార్థపరమైన ప్రయోజనాలు ఆశించ లేదన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి తలెత్తకుండా మరింత జాగ్రత్త వహిస్తానన్నారు. ఆలయాల పవిత్రత కాపాడే విషయంలో రాబోయే రోజుల్లో మరింత అప్రమత్తతతో ఉంటానని ప్రజలకు తెలియజేస్తున్నానని కాలవ వివరణ ఇచ్చారు.

## సంక్షేమాలు మీ గుమ్మం వద్దకే.... ఇంటింటా "అనగాని"తో "సవిత"..!!

**మొదటిపేజీ తరువాయి...**



వీధుల్లో ర్యాలీగా వెళుతున్న మంత్రులు

వేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రి పలువురు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా రాజీవ్ కాలనీ సమీపంలో ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించే కార్యక్రమాలకు శ్రీకారంచుడుతూ జిల్లాఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్వయంగా జెసిబి యంత్రాన్ని ఆపరేట్ చేస్తూ కంపచెట్ల తొలగింపు కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మంత్రి సవితమ్మ పలువురు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి ఓ నెలా 1వతేదీన రాష్ట్రంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పండగ చేసుకుంటున్నారని దేశంలో పెన్షన్లను 4 వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుదే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టబడుతూ విడతల వారిగా కాకుండా ఒకేసారి పెన్షన్లు పెంపు చేశామన్నారు. దీపం-2ద్వారా ఉచితసిలిండర్లను అందజేస్తున్నామని, అదేవిధంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి నిరుపేదలకు 5 రూపాయలకే కడుపు నింపుతున్నామని, స్త్రీశక్తి పేరిట రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు నబిరసూల్, పూల గంగాధర్, కురుమల జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, సర్పంచు నరసింహామూర్తి, కురుబ మల్లికార్జున, మహేంద్ర, సుబహన్, రోహిత్, చిన్నరాయల్, నరేంద్రరాయల్, చుండూరు బాలాజీరాయల్, జనసేన నాయకులు చిలమత్తూరి వెంకటేష్, పాగుతోట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్థిక మంత్రి

**- నాణ్యతతో నిర్మాణం జరగాలని అధికారులకు ఆదేశం**



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని గుంతకల్లురోడ్డు వ్యసాయమార్కెట్ యార్డువద్దనుండి పట్టణం గుండా కణేకల్లు క్రాస్ వరకు 2.95 కోట్ల రూపాయల వ్యయంతో 2 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను శనివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రోడ్డు పనులు నాణ్యతాప్రమాణాలకు అనుగుణంగా జరుగాలని ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు ఉండకూదని ఆదేశించారు.

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష :** కాగా మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం సాయంత్రం మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, పంచాయతీరాజ్ డీఈఈ మహమ్మద్ రసూల్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌బాబు, మండల ఇంజనీర్ రవీంద్ర, ఉపాధిహామీ ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో కల్లూరులో సందడి..

**ఇంటింటికీ పింఛన్లు అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణి..**



ఇంటింటికీ పింఛన్లు అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణి..

**గార్లదిన్నె, నవంబర్ 01 ప్రభాతవార్త:**

గార్లదిన్నె మండలం పాత కల్లూరు గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల చేతుల్లోనే పింఛన్లు అందజేశారు. పింఛన్ తీసుకున్న వృద్ధులు, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఎంపీ,ఎమ్మెల్యే లు మాట్లాడుతూ పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు కుటుంబానికి ఒక భరోసా. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్లు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.. ప్రతి నెల 1 తేదీ ఉదయమే ఇంటివద్దకు పింఛన్ చేర్చి పేదలకు అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబు పేదల పెద్ద కొడుకుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు...కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్లూరులో రహదారులు 29 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీలు 28.71 లక్షలు కాల్వల ఏర్పాటు, తాగునీరు 10.49 లక్షలు నీటిసమస్య పరిష్కారం,విద్యుత్ 21.8 లక్షలు ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు,వైద్య సేవలు 42 లక్షలు విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరుచేసి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు..కార్యక్రమం అనంతరం ప్రజలు వినతిపత్రాలు అందజేశారు..గ్రామస్తులు బస్సులు నిలిపేందుకు సదుపాయం, ప్లేగ్రౌండ్ అభివృద్ధి, నీటి సమస్య శాశ్వత పరిష్కారం వంటి అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. దీనిపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పందిస్తూ ఎంపీ నిధులతో త్వరలోనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు త్వరలో ఇస్తామని తెలిపారు.రైతుల భూమి సమస్యలపై స్పందించిన శ్రావణి..రైతులు భూములకు సంబంధించిన ఇబ్బందులు వివరించగా ఎమ్మెల్యే శ్రావణి ఇలా స్పందించారు గత వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రైతులు రెవెన్యూ సమస్యలు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి భూములు అందేలా చర్యలు చేపడతామన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 1 , ప్రభాతవార్త**

ఏపీ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని రాచప్ప కుంట కాలనీలో శనివారం ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వ్యాఖ్యానించారు. కార్యకర్తల అభ్యున్నతి కోసం మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పనిచేస్తున్నారని తెలియజేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు సత్యసాయి జిల్లా తలుపుల మండలం కు రావడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 5 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న రంగస్వామి చేనేత కుటుంబానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ.50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ నెల 7 న కళ్యాణదుర్గంలో నిర్వహించే భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని తెలిపారు.కావున మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

**- అభివృద్ధి సంక్షేమం టిడిపికి రెండు కళ్ళు లాంటివి .. - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ**



వృద్ధురాలకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వ విప్ కాలవ



గోకులం షెడ్ కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త:**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఎంపీడీవో కొండన్న వివిధ శాఖల అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అభివృద్ధికి బాటలు పరుస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటవ తేదీనే సామాజిక పెన్షన్లను అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి అర్హుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎటువంటి అవాంతరాలు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గం లోనే దాదాపు 36వేల 851 మందికి గాను 16 కోట్ల 8 లక్షల రూపాయల డబ్బులు ప్రతి నెల నగదు రూపంలో చెల్లిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇందులో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక పెద్ద కొడుకు బాధ్యత వహిస్తున్నాడని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీకు ఒక పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నామని అన్నారు. రాయదుర్గంలో ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం పల్లె పండుగ అనే కార్యక్రమంలో భాగంగా 16 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయించడం జరిగిందని తెలిపారు. గోకులం షెడ్లు ఒక రాయదుర్గం నియోజకవర్గం లోనే ఏడు కోట్ల 68 లక్షల రూపాయలు ఖర్చు కాగల 384 గోకులం షెడ్లను మంజూరు చేశామన్నారు. ఇలా రైతుల శ్రేయస్సు కోసం గ్రామీణుల బాగుకోసం నిరంతరం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ కూడా అండగా నిలవాలని కోరారు. ఈ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రతి కార్యక్రమంలోనూ ప్రజల భాగస్వామ్యం నిండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.